జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 91 ॥ బుధవారం ॥ 26-8-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

26 ఆగస్టు 2026 - బుధవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:04 సూర్యాస్తమయం - సా. 6:31 తిథి త్రయోదశి ఉ. 7:58 వరకు తరువాత చతుర్దశి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం శ్రవణ రా. 12:37ం వరకు తరువాత ధనిష్ఠ యోగం సౌభాగ్య ఉ. 7:57 వరకు కరణం తైతుల ఉ. 7:58 వరకు గరజి రా. 8:34 వరకు వర్జ్యం తె. 5:02 నుండి ఉ. 6:44 వరకు దుర్ముహూర్తం ఉ. 11:53 నుండి మ. 12:42 వరకు రాహుకాలం మ. 12:17 నుండి మ. 1:51 వరకు యమగండం ఉ. 7:38 నుండి ఉ. 9:11 వరకు గుళికాకాలం ఉ. 10:44 నుండి మ. 12:17 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:28 నుండి తె. 5:16 వరకు అమృత ఘడియలు మ. 1:32 నుండి మ. 3:15 వరకు అభిజిత్ ముహూర్తం లేదు

## మూసీ భూసేకరణకు...

**ల్యాండ్ పూలింగ్ విధానానికి రూపకల్పన**

# వేగం పెంచాలి

### ఫేజ్-2 పనులకు త్వరలో టెండర్లు

### పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాజెక్టులపై దృష్టి.. సీఎం రేవంత్ రెడ్డి



మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం లేకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.

హైదరాబాద్, ఆగస్టు 25: భూసేకరణ విషయంలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి సూచిం చారు. రైతులు, భూ యజమానుల ప్రయోజ నాలను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి చట్టబ ద్ధమైన మార్గదర్శకాలను -2 వ పేజీలో..




## విజయవాడ మేయర్‌గా... బొండా సిద్ధార్థ్?

BONDA SIDDHARTH

### విదేశీ విద్య.. యువ నాయకత్వం సానుకూలాంశం

### రాజకీయ వారసత్వం.. అసలు పరీక్ష పనితీరే!

విజయవాడ నగర మేయర్ పదవి చుట్టూ రాజకీయ చర్చలు వేడెక్కుతున్న నేపథ్యంలో టీడీపీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ్ పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఒక యువ నాయకుడికి నగర పగ్గాలు అప్పగించడానికి అవసరమైన సామర్థ్యం, దృక్పథం, అనుభవం ఆయనకు ఉన్నాయా? అన్న ప్రశ్న సహజంగానే ముందుకు వస్తోంది.

విజయవాడ, ఆగస్టు 25: బొండా సిద్ధార్థ్‌కు అనుకూలంగా కనిపిస్తున్న అంశాల్లో విదేశీ విద్య ఒకటి. అమెరికాలో చదువుకున్న అనుభవం ఆయనకు అంతర్జాతీయ స్థాయి నగరాల నిర్వహణ, పట్టణాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై భిన్నమైన అవగాహన ఇచ్చి ఉండవచ్చు. వేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ వంటి నగరానికి ఆధునిక ఆలోచనలతో కూడిన నాయకత్వం అవసరమనే వాదన ఉంది. అయితే విదేశీ విద్య అనేది కేవలం బయోడేటాలో ఉండే అర్హత మాత్రమే కాకూడదు. అక్కడి అనుభవాలను విజయవాడ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చి అమలు చేయగలిగితేనే దాని అసలు విలువ బయటపడుతుంది. అమెరికా నగరాల్లో అమలవుతున్న విధానాలను యథాతథంగా తీసుకురావడం కాదు.. విజయవాడ భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు తగ్గ పరిష్కారాలను రూపొందించగల సామర్థ్యమే అసలు పరీక్ష. బొండా సిద్ధార్థ్ రాజకీయ ప్రస్థానం కూడా ఒక్కసారిగా ప్రారంభమైనది కాదని ఆయన అనుచరులు తరువాయి 2 వ పేజీలో..



### ఫీజు రీయింబర్స్‌మెంట్

## విడుదలకు డిమాండ్

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీలో యువజన సంక్షేమం, యువత భవిష్యత్తు, కొత్త తరం అవకాశాలపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతున్నప్పటికీ, తెలంగాణలో విద్యార్థుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం -2 వ పేజీలో..




## అక్రమాల అడ్డుకట్టకే స్మార్ట్ రేషన్ కార్డులు

**గొల్లపల్లిలో కార్డుల పంపిణీ కార్యక్రమం**

**క్యూఆర్ కోడ్‌తో పారదర్శక వ్యవస్థ**

**అర్హుల కార్డులు రద్దు కావని స్పష్టీకరణ**

**పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి ప్రకటన**

ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడం, పారదర్శకత పెంచడమే డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ప్రధాన లక్ష్యమని పౌర సరఫరాల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

జగిత్యాల, ఆగస్టు 25: ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో మొత్తం 80,873 స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. గొల్లపల్లి మండల పరిధిలోని 34 రేషన్ దుకాణాల ద్వారా 15,185 కుటుంబాలకు ఈ కార్డులు అందజేయనున్నట్లు వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సాంకేతికతను వినియోగిస్తోందన్నారు. స్మార్ట్ కార్డుల్లో క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించడం తరువాయి 2 వ పేజీలో..



## బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్

**బీపీ మండల్ జయంతి సందర్భంగా నివాళులు**

**గన్‌పార్క్ వద్ద బీసీ నాయకుల సమావేశం**

**కులగణన లేక రిజర్వేషన్లకు ఇబ్బందులని వ్యాఖ్య**

**కేంద్రంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి పిలుపు**

జనగణనలో భాగంగా బీసీ కులగణనను తప్పనిసరిగా నిర్వహించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు, మండల్ కమిషన్ మాజీ అధ్యక్షుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హైదరాబాద్, ఆగస్టు 25: ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్, దేశంలో బడుగు బలహీన వర్గాలు విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో బీసీ వర్గాలకు సంబంధించిన లెక్కలు సేకరించారని, కానీ ప్రస్తుతం కులగణన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శించారు. బీసీ వర్గాలకు సంబంధించిన ఖచ్చితమైన గణాంకాలు లేకపోవడం వల్ల రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. బీసీ కులగణన చేపట్టేందుకు (మిగతా 2వ పేజీలో)



### పంచదార ధరలకు

## కేంద్రం బ్రేక్

**15 శాతం పడిపోయిన టోకు ధరలు**

**అక్రమ నిల్వలపై ఉక్కుపాదం మోపిన కేంద్రం**

**రానున్న రోజుల్లో మరింత తగ్గుదల అంచనా**

**వినియోగదారులకు త్వరలోనే తీపి కబురు**

దేశవ్యాప్తంగా పంచదార ధరల పెరుగుదలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయి. సుంకం లేకుండా 10 లక్షల టన్నుల ముడి పంచదార దిగుమతులకు అనుమతించడం, నిల్వదారులపై వరుస తనిఖీలు నిర్వహించడం, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు చేపట్టడంతో టోకు మార్కెట్‌లో ధరలు కేవలం కొన్ని రోజుల్లోనే దాదాపు 15 శాతం వరకు తగ్గాయి.

న్యూఢిల్లీ, ఆగస్టు 25: దేశంలో పంచదార కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేస్తుండగా, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. గత వారం వరకు రికార్డు స్థాయికి తరువాయి 2 వ పేజీలో..

# నేటి రాశి ఫలాలు

మేషం: బంధు వర్గం నుండి ఋణ ఒత్తిడి పెరుగుతుంది. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. వ్యాపారాలలో చిన్నపాటి సమస్యలు తప్పవు. ఉద్యోగాలలో ఆకస్మిక స్థానచలన సూచనలున్నవి. స్థిరాస్థుల క్రయవిక్రయాలలో ఆటంకాలు కలుగుతాయి.

వృషభం: వ్యాపారాలలో లాభాలు అందుకుంటారు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది. నూతన ఉద్యోగ అవకాశములు లభిస్తాయి. ఉద్యోగాలలో అవాంతరాలు తొలగుతాయి. చేపట్టిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది.

మిధునం: కుటుంబ వ్యవహారాలలో ఆలోచనలు నిలకడగా ఉండవు. సోదరులతో ఆస్తి వివాదాలు చికాకు పరుస్తాయి. ఋణ ఒత్తిడులు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నవి. వ్యాపార ఉద్యోగాలు సామాన్యంగా సాగుతాయి. చేపట్టిన పనులు నిదానిస్తాయి.

కర్కాటకం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీ ఆలోచనలు అందరికి నచ్చుతాయి. భూ క్రయ విక్రయాలు లాభిస్తాయి. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉంటాయి. పాత సంఘటనలు జ్ఞాప్తికి వస్తాయి.

సింహం: నూతనోత్సాహంతో కొన్ని వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కీలక సమయంలో ఆప్తుల సలహాలు కలసి వస్తాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలు మరింత లాభిస్తాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. నిరుద్యోగుల నిరీక్షణ ఫలిస్తుంది.

కన్య: ఆర్థిక ఇబ్బందుల వలన నూతన ఋణాలు చేసుకుంటారు. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ఇంటా బయట పరిస్థితులు అనుకూలించవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. చేపట్టిన పనులలో వ్యయప్రయాసలు అధికమౌతాయి. బంధువులతో అకారణ విభేదాలు తప్పవు.

తుల: ఆర్థిక లావాదేవీలు కొంత నిరుత్సాహపరుస్తాయి. చేపట్టిన వ్యవహారాలలో ఆటంకాలు తప్పవు. దూరప్రయాణాలలో వాహన ఇబ్బందులుంటాయి. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. ఆలయ దర్శనాలు చేసుకుంటారు.

వృశ్చికం: వ్యాపారాలు లాభాల బాటలో సాగుతాయి. బంధు మిత్రులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. పనులలో చికాకులు పెరుగుతాయి. ఉద్యోగాలలో మీ హోదా పెరుగుతుంది. దీర్ఘకాలిక ఋణబాధలు తొలగుతాయి. దూరప్రయాణాలు వాయిదా పడతాయి.

ధనస్సు: ఆత్మీయుల నుంచి కీలక సమాచారం అందుతుంది. చేపట్టిన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. వ్యాపార విస్తరణకు అవరోదాలు తొలగుతాయి. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది.

మకరం: దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనుల్లో అవాంతరాలు కలుగుతాయి. నూతన ఋణాలు చేస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త సమస్యలు తప్పవు. ఆత్మీయులతో కొన్ని విషయాలలో విభేదాలు కలుగుతాయి. ప్రయాణాలలో ఊహించని మార్పులు ఉంటాయి.

కుంభం: ఉద్యోగాలలో స్థానచలన సూచనలున్నవి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహపరుస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపారాలలో నూతన సమస్యలు కలుగుతాయి. నూతన ఋణాలు చేస్తారు. దూరపు బంధువుల నుంచి ముఖ్య సమాచారం అందుతుంది.

మీనం: ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా సాగుతుంది. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారాలు మరింత విస్తరిస్తారు. ఉద్యోగాలలో ఆశించిన పురోగతి కలుగుతుంది. వ్యవహారాలు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుండి ఊహించని ఆహ్వానాలు అందుతాయి.






# బొండా సిద్ధార్థ్?

మొదటి పేజీ తరువాయి

చెబుతున్నారు. తండ్రి, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా ఎన్నికల ప్రచారాల్లో చాలా కాలంగా పాల్గొంటున్నారు. 2019 ఎన్నికల సమయంలో పాదయాత్రలో భాగంగా స్థానిక ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇటీవలి కాలంలోనూ యువ నాయకుడిగా వివిధ సామాజిక, క్రీడా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పేద కుటుంబాలకు సహాయ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఎన్నికల ప్రచారం చేయడం ఒక ఎత్తయితే.. నగర పాలన నిర్వహించడం మరో ఎత్తు. విజయవాడ సెంట్రల్ రాజకీయాల్లో బొండా ఉమాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం, కేడర్ బలం, ప్రజా సంబంధాలు సిద్ధార్థ్‌కు ఒక బలమైన పునాది కావచ్చు. అయితే తండ్రి రాజకీయ వారసత్వం ఒక అవకాశాన్ని మాత్రమే కల్పిస్తుంది. ఆ అవకాశాన్ని నిలబెట్టుకోవాలంటే సిద్ధార్థ్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు, స్పష్టమైన విజన్, సమర్థవంతమైన బృందాన్ని నిర్మించుకోవాల్సి ఉంటుంది. బొండా ఉమా కుమారుడనే పరిచయం రాజకీయంగా ఉపయోగపడవచ్చు. కానీ నగరాన్ని సమర్థవంతంగా నడిపించే సామర్థ్యాన్ని మాత్రం తన పనితీరుతోనే నిరూపించుకోవాలి.

### యువ నాయకత్వం అవసరమా?

విజయవాడ వేగంగా విస్తరిస్తున్న నగరం. యువతతో అనుసంధానం, డిజిటల్ కమ్యూనికేషన్, ఉపాధి అవకాశాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో కొత్త తరపు ఆలోచనలు అవసరం. ఈ కోణంలో బొండా సిద్ధార్థ్ వంటి యువ నాయకుడికి అవకాశం ఉండవచ్చనే అభిప్రాయం ఉంది. కానీ యువకుడిగా ఉండటం మాత్రమే మేయర్ పదవికి అర్హత కాదు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, పరిపాలనా వ్యవస్థతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారాలను అమలు చేయగలగాలి. నగర మేయర్ పదవి కేవలం రాజకీయ హోదా కాదు. పారిశుధ్యం, డ్రైనేజీ, ట్రాఫిక్, రహదారులు, చెత్త నిర్వహణ, వీధి దీపాలు, పార్కులు, మౌలిక సదుపాయాలు, నగర ప్రణాళిక వంటి అనేక అంశాలు నగర పాలనలో కీలకంగా ఉంటాయి. అందువల్ల సిద్ధార్థ్‌కు అవకాశం వస్తే ఆయనను కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, 'సిటీ అడ్మినిస్ట్రేటర్' దృక్పథంతో పనిచేసే నాయకుడిగా ప్రజలు చూడాలని భావించాలి. నగరానికి అవసరమైన ప్రాధాన్యతలను గుర్తించి అధికార యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడిపించగలిగితేనే మేయర్‌గా విజయవంతం కాగలరు.

### 'ఎవరి కొడుకు?' కాదు.. 'ఏం చేయగలడు?'

ఇదే అసలు అంశం. బొండా ఉమా కుమారుడు కావడం సిద్ధార్థ్‌కు ఒక రాజకీయ పరిచయం కావచ్చు. కానీ ప్రజల తీర్పులో మాత్రం అది శాశ్వత అర్హత కాదు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టాలంటే నగర భవిష్యత్తుపై స్పష్టమైన విజన్, సొంత నాయకత్వ శైలి, సమర్థవంతమైన పాలనా బృందం ఉండాలి. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వేగం, పారదర్శకత, జవాబుదారీతనం చూపాలి. విదేశీ విద్య దృక్పథాన్ని ఇవ్వవచ్చు. రాజకీయ వారసత్వం అవకాశాన్ని కల్పించవచ్చు. యువత కొత్త శక్తిని అందించవచ్చు. కానీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేది మాత్రం పనితీరే. బొండా సిద్ధార్థ్‌కు విజయవాడ మేయర్ పదవి వస్తుందా? అన్నది రాజకీయ నిర్ణయం. కానీ ఆ పదవికి ఆయన అర్హుడా? అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం ఆయన ఇప్పటివరకు చూపిన ప్రజా సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, భవిష్యత్తులో నిరూపించబోయే సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుంది. రాజకీయ వారసత్వం తలుపు తెరవవచ్చు.. కానీ ఆ తలుపు తెరిచి ఉంచేది పనితీరే విజయవాడకు కొత్త తరపు నాయకత్వం అవసరమైతే, బొండా సిద్ధార్థ్‌కు అవకాశం రావచ్చు. కానీ ఆ అవకాశాన్ని విజయవాడ అభివృద్ధికి మలచగలిగితేనే ఆయన నిజంగా మేయర్ పదవికి అర్హుడని నిరూపించుకున్నట్లవుతుంది.



# అక్రమాల అడ్డుకట్టకే స్మార్ట్ రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి

ద్వారా లబ్ధిదారుల వివరాలు పారదర్శకంగా అందుబాటులో ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఉన్నా రేషన్ సరుకులు పొందే పోర్టబిలిటీ సదుపాయం అందుబాటులో ఉంటుందని, సన్న బియ్యం పంపిణీ కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్కరి రేషన్ కార్డును కూడా రద్దు చేయబోమని మంత్రి స్పష్టం చేశారు. అర్హత కలిగిన కొత్త కుటుంబాలకు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం జమ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రెండో విడత నిధుల విడుదల కూడా చేపడతామని చెప్పారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. వితంతువులు, దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అర్హులకు ప్రయోజనాల అందజేతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మూసీ భూసేకరణకు... వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి

రూపొందించి భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు రెండో దశ పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగరాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నది సుందరీకరణ లక్ష్యాలతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెండో దశ పనులు ప్రారంభమైతే మూసీ పరివాహక ప్రాంతాల అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని అధికారులు సమావేశంలో వివరించారు. మూసీ రివర్‌ఫ్రంట్ పరిధిలో చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తక్కువ వడ్డీ రుణాలను పొందేందుకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే అభివృద్ధి పనుల కోసం టీడీఆర్‌ల జారీ ప్రక్రియను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ప్రతి వారం పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో పారదర్శకత, వేగం రెండూ సమానంగా ఉండాలని పేర్కొన్నారు.గండిపేట మంచిరేవుల సమీపంలో నిర్మించనున్న ఓంకారేశ్వరస్వామి ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌ను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

## బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అదనపు వ్యయం అవసరం లేదని, ఎస్సీ, ఎస్టీల కుటుంబాల వివరాలు సేకరించే సమయంలోనే బీసీల కుల వివరాలను కూడా నమోదు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని బీసీ కులాల జాబితాను రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. బీసీ కులగణన చేస్తామని ప్రకటించి అమలు చేయకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం లభించాలంటే కులగణన కీలకమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు కులగణన అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుజ్జ కృష్ణ, గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, శ్యామ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా యువత తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాట పట్టడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం వేలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా విద్యార్థులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. విద్య హక్కును పరిరక్షించాల్సిన ప్రభుత్వమే విద్యార్థుల ఆందోళనలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యా సదుపాయాలు, మౌలిక వసతులు, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన సమస్యల వల్ల కూడా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ ఆరోపించింది. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలులో లోపాలు కనిపిస్తున్నాయని పేర్కొంది. యువత అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతన లేదని రాంచందర్ రావు వ్యాఖ్యానించారు.

# పంచదార ధరలకు కేంద్రం బ్రేక్

మొదటి పేజీ తరువాయి

చేరుకున్న పంచదార ధరలు ప్రస్తుతం క్రమంగా దిగివస్తున్నాయి. మహారాష్ట్రతో పాటు ప్రధాన వ్యాపార కేంద్రాల్లో క్వింటాల్‌కు వందల రూపాయల మేర తగ్గుదల నమోదైంది. టోకు మార్కెట్‌లో కిలో ధర సుమారు రూ. 62 స్థాయికి చేరుకోగా, రానున్న రోజుల్లో మరో రూ. 2 నుంచి రూ. 3 వరకు తగ్గే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్రం తీసుకున్న చర్యల ప్రభావం మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. ధరల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు చేపట్టింది. పంచదార డీలర్ల నిల్వలపై పరిమితులు విధించడం, భారీ వినియోగదారుల నిల్వలను నియంత్రించడం, గోదాముల తనిఖీలు నిర్వహించడం, మిల్లుల వద్ద భౌతిక ధృవీకరణ చేపట్టడం వంటి చర్యలతో మార్కెట్‌లోకి సరఫరా పెరిగింది. అంతేకాక దాదాపు పదేళ్ల తర్వాత మొదటిసారిగా 10 లక్షల టన్నుల ముడి పంచదారను సుంకం లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్నప్పటికీ పంచదార నిల్వలు తగినంతగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దేశ అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు ఎలాంటి కొరత ఉండదని పరిశ్రమ వర్గాలు భరోసా ఇస్తున్నాయి. మార్కెట్‌లో కనిపించిన ధరల పెరుగుదలలో పెద్ద భాగం ఊహాగానాలు, నిల్వల పెంపుదల కారణంగానే జరిగిందని వారు పేర్కొంటున్నారు. అయితే టోకు ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ఆ ప్రభావం ఇంకా పూర్తిగా కనిపించడం లేదు. అనేక ప్రాంతాల్లో కిలో పంచదార ధర ఇంకా అధిక స్థాయిలోనే కొనసాగుతోంది. గతంలో అధిక ధరలకు కొనుగోలు చేసిన పాత నిల్వలను వ్యాపారులు విక్రయిస్తున్నందున వినియోగదారులకు వెంటనే ప్రయోజనం అందడం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కొత్తగా తక్కువ ధరలకు వచ్చిన సరుకు మార్కెట్‌లోకి చేరిన తర్వాత చిల్లర ధరల్లో కూడా తగ్గుదల కనిపించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్రం చేపట్టిన చర్యలు కొనసాగితే రాబోయే వారాల్లో పంచదార ధరలు మరింత స్థిరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పండుగల సీజన్‌కు ముందు ధరలను నియంత్రణలో ఉంచేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తుండగా, వినియోగదారులకు కూడా త్వరలోనే తీపి కబురు అందే అవకాశముందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# శ్వేత సంపాదకీయం

**బుధవారం 26-8-2026**

## ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం!

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు.

ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది.

ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు. యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణెళి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్మూజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

## ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్‌లు

**మాదక ద్రవ్యాలు వినియోగించకుండా ఆంక్షలు.. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**




న్యూఢిల్లీ,ఆగస్టు 25(ఆర్ఎన్ఎ): ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులునిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోంద న్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-దిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. విమాన సంస్థల ఆపరేషనల్ ప్రభావం కూడా దెబ్బతినకుండా ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటిస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



## అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

**ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ**

**ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు**

**చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల**

వాషింగ్టన్,ఆగస్టు 25(ఆర్ఎన్ఎ): ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా

వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.



## తెలంగాణ మోడల్‌లో కులగణన

**జనగణనలో కులగణన విధానం సరిగా లేదు**

**ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు**

**ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ**

న్యూఢిల్లీ,ఆగస్టు 25(ఆర్ఎన్ఎ): జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి.

2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని

పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.



# అజీం ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్‌పై ఎస్‌హెచ్‌జీ మహిళలు విస్తృత అవగాహన కల్పించాలి

**ఆడపిల్లల ఉన్నత చదువులకు అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్‌షిప్ 2026-27**

**ఏడాదికి రు. 30 వేల స్కాలర్‌షిప్ ప్రకటన**

**వెలుగు సిబ్బంది, వీఓఏలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి**

**బ్రోచర్ ఆవిష్కరణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి, ఆగస్టు 25 : అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ అందిస్తున్న 2026--27 విద్యా సంవత్సరపు స్కాలర్‌షిప్‌పై స్వయం సహాయక సంఘాల (ాఎ+) మహిళల కుమార్తెలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థిని దరఖాస్తు చేసుకునేలా వెలుగు క్షేత్రస్థాయి సిబ్బంది, వీఓఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన బాలికలు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగం అని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు.. వారి కుటుంబాల్లో అర్హత కలిగిన బాలికలకు ఈ సమాచారం చేరేలా వీఓఏలు, కమ్యూనిటీ క్యాడర్, వెలుగు సిబ్బంది ఇంటింటికీ అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

ఈ పథకంలో అర్హత కలిగిన ప్రతి విద్యార్థినికి రు. 30 వేల స్కాలర్‌షిప్ అందుతుందని.. 2026--27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం డిగ్రీ /డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థినులు ఈ పథకానికి అర్హులు అని మంత్రి తెలిపారు. 10, 12 తరగతులు ప్రభుత్వ పాఠశాల / కళాశాలలో పూర్తి చేసి ఉండాలని.. ఈ స్కాలర్‌షిప్ 2 - 5 సంవత్సరాల కాలానికి కోర్సును బట్టి కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ స్కాలర్‌షిప్ కోసం మొదటి దశలో ఈ నెల 31 వరకు, రెండో దశలో జనవరి 1, 2027 నుంచి జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి తెలిపారు.

ఇక దరఖాస్తు చేసుకునే వారు ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలు, 10వ మరియు 12వ తరగతి మార్కుల మెమోలు, అడ్మిషన్ ప్రూఫ్ వంటి అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఈ పథకాన్ని అర్హత ఉన్న ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేలా వెలుగు సిబ్బంది, వీఓఏలు తమ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో స్కాలర్‌షిప్ వివరాలను తెలియజేయాలని మంత్రి కోరారు. అర్హత, అవసరమైన పత్రాలు, దరఖాస్తు గడువు తదితర అంశాలను స్పష్టంగా వివరించి, ఆసక్తి ఉన్న విద్యార్థినులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. విద్యార్థినుల భవిష్యత్తుకు ఉన్నత విద్యే బలమైన పునాది అని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన బాలికలు చదువును మధ్యలోనే ఆపకుండా ఇలాంటి స్కాలర్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజిమ్‌ప్రేమ్ జీ ఫౌండేషన్ పార్ట్‌నర్ ఆర్గనైజేషన్, ప్రాజెక్ట్ మేనేజర్ పి. చిట్టిబాబు, స్టేట్ కో ఆర్డినేటర్ కేసీహెచ్. బంగ్రరాజు పాల్గొన్నారు.

దరఖాస్తు కోసం ఈ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. https://azimpremji.hyderhub.com/study/apply.php?sRazim-premji-2026-27&areaRsirpur

## (APSSDC) ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు

# ఉద్యోగ అవకాశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.29.08.2026 శుక్రవారం నాడు ఉదయం 09:00 గంటలకు మన విజయవాడ లోని లిఆధ్యా స్టోర్ (The Unit of Rama), పాత SBI బ్రాంచ్, ఆపోజిట్: జూడియో స్టోర్స్, ఇ.చీశీ: 59-13-4, ఘంటసాల వారి స్ట్రీట్, గాయత్రీ నగర్, విజయవాడలి నందు "కంపెనీ Specific డ్రైవ్" నిర్వహించనున్నట్లు లిజిల్లా ఉపాధి మరియు నైపుణ్య అధికారి సి. మధుభూషణ్ రావు గారు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గారు తెలియజేసారు.లి

ఈ కంపెనీలో గల ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి దీవశ్రీశీఙ 29 సంవత్సరాల లోపు యువతి మరియు యువకులు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకి =ం. 15,000/- నుంచి =ం. 25,000/- వరకు వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఆగష్టు 29 న నిర్వహించబోయే ఈ కంపెనీ Specific డ్రైవ్ కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunya m.ap.gov.in/user-registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు కంపెనీ Specific డ్రైవ్ కు =వంబఎవ తో లేదా దీఙశీ ఱఖ్ఖు ఖీశీతీఎ తో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నెంబర్, PAN కార్డ్ కాపీ మరియు సర్టిఫికెట్ల శవతీశీఞ కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు లి81259 73743, 93477 79032లి నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

Sd/-సి. మధుభూషణ్ రావు గారు
జిల్లా ఉపాధి మరియు నైపుణ్య అధికారి
విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
ఎస్. శ్రీనివాసరావు గారు
జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ
విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.






# సర్ విచారణలో వాస్తవ నిర్ధారణకే ప్రాధాన్యం

**నోటీసులపై అత్యంత పారదర్శకంగా విచారణ**

**అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కు పరిరక్షణ**

**అధికారుల సమన్వయంతో సజావుగా సర్ ప్రక్రియ..**

**క్షేత్రస్థాయిలో పర్యటించిన రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీచేసిన ఓటర్లకు సంబంధించి విచారణ ప్రక్రియను అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. నోటీసులో పేర్కొన్న అంశాలను సంబంధిత ఓటర్లకు వివరించి, వారి వివరణను పూర్తిగా విని, అవసరమైన ఆధారాలు, పత్రాలను పరిశీలిస్తున్నారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించిన పరిశీలన, సమర్పించిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటున్నారు. సోమవారం విజయవాడ తూర్పు నియోజకవర్గంలో అయ్యప్పనగర్, మధ్య నియోజకవర్గంలో అజిత్‌సింగ్ నగర్‌లోని ఏఈఆర్‌వో కార్యాలయాల్లో ఐఏఎస్ అధికారి, రోల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి పర్యటించారు. సర్ నోటీసులపై జరుగుతున్న విచారణ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ సమయంలో నోటీసులో పేర్కొన్న అంశాలపై వారి వివరణను పూర్తిగా వింటున్న తీరును పరిశీలించారు. ఓటర్లు సంబంధిత చిరునామాలో నివసిస్తున్నారా, రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నాయా, అవసరమైన ఆధారాలు, పత్రాలు సమర్పిస్తున్నారా, అలాగే బీఎల్‌వోలు, అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటున్న విధానాన్ని సమీక్షించారు. గర్భిణీలు, మంచానికే పరిమితమైన వారు, ఆరోగ్య పరిస్థితుల కారణంగా విచారణకు హాజరు కాలేని ఓటర్లు, ఇతర రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న ఓటర్లు తదితర కేసుల్లో సంబంధిత వ్యక్తుల వాస్తవ పరిస్థితులను నిర్ధారించేందుకు అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగారు. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే నియమనిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రక్రియలో భాగస్వాములయ్యేలా బీఎల్‌వోలు, క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించడమే ప్రక్రియ లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని రోల్ అబ్జర్వర్ శేషగిరిబాబు స్పష్టం చేశారు.

**1,90,348 నోటీసుల పంపిణీ:**

ఇప్పటివరకు 1,90,348 నోటీసుల పంపిణీ జరగ్గా.. వీటిలో 75,471 మందికి విచారణ నిర్వహించడం జరిగింది. 58,895 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయడం జరుగుతోంది. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.





# మంత్రి అనిత సమీక్షలో జలహారతి ఏర్పాట్లు

**పాయకరావుపేట, ఆగస్టు 25 :**

పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర పంట పొలాలకు చేరుకోవడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. వచ్చే నెలలో నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో కాలువ నీటి విడుదల ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై కార్యక్రమ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజా భాగస్వామ్యంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాగునీటి కల ఇప్పుడు సాకారమవుతోందన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు చేరడం వల్ల వ్యవసాయ రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ నీటి సరఫరాతో రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి కూడా గణనీయంగా వృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. పాయకరావుపేట ప్రాంతంలో సుమారు 35 వేల ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు. సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది గొప్ప ఊరటనివ్వనుందని పేర్కొన్నారు. నీటి లభ్యత పెరగడం వల్ల పంటల సాగు విస్తీర్ణం పెరిగి రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆమె చెప్పారు. పోలవరం జలాలతో తాండవ, వరాహ, శారదా నదులు కూడా జలకళను సంతరించుకోనున్నాయని మంత్రి అనిత తెలిపారు. ఈ నదుల పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మరింత ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు అందించడం ద్వారా ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మౌలిక వసతులు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర రైతాంగం ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న గోదావరి జలాల ప్రవాహం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చడం ఆనందదాయకమని మంత్రి అనిత పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి విస్తరణ, ప్రాంతీయ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గోదావరి జలాలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని, ఈ చారిత్రాత్మక సందర్భం ప్రాంత అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని మంత్రి అన్నారు.



# రాజకీయ వేధింపుల కోసమే కేసులు: అంబటి

**అమరావతి, 25 :**

కూటమి ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తున్నందుకే తనపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టడం ద్వారా భయపెట్టాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ ఛార్జ్‌షీట్ దాఖలు కాలేదని అంబటి రాంబాబు తెలిపారు. ఒకే అంశాన్ని ఆధారంగా చేసుకుని పలు కేసులు నమోదు చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టు కారణంగా సీఐడీ కేసుతో పాటు మరిన్ని కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. తాజాగా పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేయడం కూడా అదే ధోరణికి నిదర్శనమని అన్నారు.



తమ పార్టీని లక్ష్యంగా చేసుకుని అధికార పక్షం తరచూ విమర్శలు చేస్తోందని అంబటి చెప్పారు. తమపై 'గొడ్డలి పార్టీ' అనే వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో రాజకీయ వ్యంగ్యంగా తన అధికారిక యూట్యూబ్ వేదికలో ఒక పాటను ప్రచురించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమని, వాటిని నేరంగా పరిగణించడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాజకీయ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కును అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టులు, కృత్రిమ మేధ ఆధారిత వీడియోలు ప్రచారం చేసిన వారిపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని అంబటి ఆరోపించారు. అధికార పక్షానికి ఒక విధమైన న్యాయం, ప్రతిపక్షాలకు మరో విధమైన న్యాయం అమలవుతోందని అన్నారు. చట్ట అమలులో సమానత్వం కనిపించడం లేదని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఎన్ని కేసులు పెట్టినా రాజకీయంగా వెనక్కి తగ్గేది లేదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై తన స్వరం కొనసాగుతుందని, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ఆపబోనని తెలిపారు.

# గిరిజన ఫిర్యాదులపై సమగ్ర విచారణ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25 :**

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన ఫిర్యాదులు, కేసులపై సమగ్ర విచారణ నిర్వహించారు. కమిషన్‌కు అందిన వివిధ ఫిర్యాదులను పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 40 కేసులను విచారణకు స్వీకరించిన కమిషన్ సభ్యుడు, ఫిర్యాదుదారులు మరియు సంబంధిత శాఖల అధికారుల నుంచి వివరాలు సేకరించారు. కేసులకు సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నించారు. షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని జాటోత్ హుస్సేన్ సూచించారు. అర్హులైన గిరిజనులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, పెండింగ్ అంశాల పరిష్కారా నికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కేసుల పరిష్కారంలో అనవసర జాప్యం చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని



సూచించా రు. గిరిజనుల భూహ క్కులు, సంక్షేమ పథకాలు, సామాజిక రక్షణకు సంబంధిం చిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధిం చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం ప్రభుత్వ యంత్రాం గం బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబా టులో ఉండి వారి సమస్యలను వేగంగా పరిష్కరిం చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం ఉప కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.

# కార్వాన్‌లో సీఐఆర్ ప్రక్రియ పరిశీలన

**హైదరాబాద్, ఆగస్టు 25 :**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ-2026 ప్రక్రియలో భాగంగా కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న నోటీసుల పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. కార్వాన్ నియోజకవర్గం-64 పరిధిలోని మొఘల్ నగర్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాలు 94, 95లను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు, వారి పర్యవేక్షకులు, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. నోటీసుల పంపిణీ పురోగతిపై వివరాలు తెలుసుకుని, ప్రతి నోటీసు సంబంధిత ఓటరుకు ఆలస్యం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల ధృవీకరణ ప్రక్రియకు సంబంధించిన అవసరమైన పత్రాలు, దరఖాస్తు నమూనాలు, సమర్పణ విధానం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఓటరుకు సరైన సమాచారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక నివాసితులతో కూడా కమిషనర్ మాట్లాడారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించి, నోటీసుల్లో పేర్కొన్న



వివరాలను జాగ్రత్తగా పరిశీలించా లని సూచించారు. నిర్దేశిత గడువు లోపు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని ఓటర్లను కోరారు. ఏవైనా సందేహాలు లేదా సహాయం అవసరమైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఓటర్లకు సకాలంలో సేవలు అందేలా అధికారులు చొరవ చూపాలని కమిషనర్ ఆదేశిం చారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆర్.వి. కర్ణన్ స్పష్టం చేశారు. ప్రజల ప్రశ్నలకు వెంటనే స్పందిస్తూ, ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సూచించారు.

# తాటి వనాలతో తీరానికి సహజ రక్షణ

**అమరావతి, ఆగస్టు 25 :**

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలను తుపానులు, సముద్ర గాలుల ప్రభావం నుంచి రక్షించేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా తాటి వనాల ఏర్పాటు కార్యక్రమం ప్రారంభమైంది. ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలతో రూపొందిన ఈ కార్యక్రమం తీర ప్రాంతాలకు సహజ రక్షణ కవచంగా మారనుంది. తాటి కాయల సీజన్ ప్రారంభం కావడంతో రాష్ట్ర అటవీ శాఖ తాటి గింజల సేకరణ, నాటే ప్రక్రియను వేగవంతం చేసింది. ప్రకృతి విపత్తుల సమయంలో గాలి వేగాన్ని తగ్గించి తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పించడంలో తాటి వనాలు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలో మూడంచెల రక్షణ వ్యవస్థను రూపొందించారు. మొదటి అంచెలో మడ అడవులు, రెండో అంచెలో తాటి వనాలు, మూడో అంచెలో ఇతర పచ్చదనాన్ని అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా తాటి చెట్లు బలమైన గాలులను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు సముద్ర తీర ప్రాంతాల్లో సహజ గాలి నిరోధక వ్యవస్థగా పనిచేస్తాయి. తీర ప్రాంతాల్లో తరచూ సంభవించే తుపానులు, అలల ప్రభావాన్ని తగ్గించడంలో ఈ వనాలు ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తాటి చెట్లు ఉప్పు నీరు, ఇసుక నేలలు, బుసక ప్రాంతాల్లో కూడా సులభంగా పెరిగే ప్రత్యేకత కలిగి ఉన్నాయి. వాటి బలమైన వేర్లు నేలను గట్టిగా పట్టుకుని తీర ప్రాంత భూకోతను నిరోధించడంలో సహాయపడతాయి. జీవ వైవిధ్య పరిరక్షణలోనూ తాటి చెట్లకు ప్రత్యేక స్థానం ఉంది. పక్షులు, చిన్న జీవులు, సరిసృపాలకు ఇవి సహజ ఆవాసాలుగా మారుతాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం ఉండటంతో తాటి చెట్లను గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో ముఖ్య భాగంగా ఎంపిక చేశారు.




రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల విస్తీర్ణంలో తాటి వనాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం దాదాపు 55 లక్షల తాటి గింజలు అవసరమవుతాయని అటవీ శాఖ అంచనా వేసింది. ఈ ఏడాది తాటి కాయల సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 13 లక్షల తాటి గింజలను సేకరించారు. గ్రామీణ ప్రజలు, వివిధ ప్రభు త్వ శాఖలు, స్థానిక సంస్థల భాగస్వామ్యంతో ఈ సేకరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే 1.65 లక్షల తాటి గింజలను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నాటినట్లు అధికా రులు వెల్లడించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, విద్యార్థులు, స్థానిక ప్రజల సహకారంతో తాటి గింజల నాటే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. మొలకెత్తిన తాటి మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. పశువుల వల్ల మొక్కలకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ సూచించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి లక్ష్యాలను పూర్తి చేయాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. తాటి వనాల ఏర్పాటు, గ్రీన్ కవర్ పెంపు, పర్యావరణ పునరుద్ధరణ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు ద్వారా తీర ప్రాంత రక్షణతో పాటు రాష్ట్రంలో పచ్చదనం విస్తరణకు కొత్త దిశ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# స్వర్ణాంధ్ర లక్ష్యాలకు డేటా దిక్సూచి

**అమరావతి, ఆగస్టు 25 :**

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (ఏపీఎస్‌డీపీఎస్) కీలక భూమిక పోషిస్తోందని అధికారులు తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను మరింత శాస్త్రీయంగా రూపొందిం చేందుకు డేటా ఆధారిత విధానాలను ప్రభుత్వం విస్తృతంగా వినియోగిస్తోందన్నారు. సమర్థ పాలన, పారదర్శక నిర్ణయాలు, వేగవంతమైన అభివృద్ధికి డేటా ప్రధాన సాధనం గా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాలు, 28 జిల్లాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, మౌలిక వసతుల సమాచారాన్ని సమగ్రంగా సేకరించి విశ్లేషించే ప్రక్రియను ఏపీఎస్‌డీపీఎస్ నిర్వహిస్తోంది. ఈ సమాచారం ఆధారంగా ప్రాంతాల వారీగా అవసరాలను గుర్తించి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఈ విధానంతో కలుగుతోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, ఉపాధి, పారిశ్రా మికాభివృద్ధి, మౌలిక వసతులు వంటి రంగాల్లో పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆధునిక డేటా వ్యవస్థలను వినియోగిస్తున్నారు. వివిధ శాఖల సమాచారాన్ని ఒకే వేది కపై సమీకరించడం ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు మరింత వేగవంతం అవుతు న్నాయని అధికారులు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు లో లోపాలను త్వరగా గుర్తించి పరిష్కరించే అవకాశం కూడా పెరిగిందన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను కార్యాచరణ స్థాయికి తీసుకెళ్లడంలో ఏపీఎస్‌డీపీఎస్ కీలక వారధిగా పనిచేస్తోంది. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించడమే కాకుండా వాటి అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంలో సాంకేతిక సహకారం అందిస్తోంది. దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలు మరియు తక్షణ అవసరాల మధ్య సమన్వయం సాధించడంలో ఈ సంస్థ పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. డేటా ఆధారిత పాలన ద్వారా ప్రభుత్వ పథకాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయడం మరింత సులభమవుతోంది. ప్రతి నియోజకవర్గం, ప్రతి జిల్లాకు సంబంధించిన పురోగతి సూచీలను నిరంతరం విశ్లేషించడం ద్వారా వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నారని అధికారులు తెలిపారు. దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సాంకేతికత, డేటా విశ్లేషణ, సమగ్ర ప్రణాళికల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. స్వర్ణాంధ్ర-2047 దిశగా ప్రతి నిర్ణయం, ప్రతి ప్రణాళిక, ప్రతి అభివృద్ధి కార్యక్రమం డేటా ఆధారంగా రూపొం దుతున్నట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్ తరాలకు సుస్థిర అభివృద్ధి ఫలాలు అందించే రాష్ట్ర నిర్మాణంలో ఏపీఎస్‌డీపీఎస్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

ANDHRA PRADESH STATE DEVELOPMENT PLANNING SOCIETY
APSDPS
* PLANNING FOR PROGRESS *

# మండల్ స్ఫూర్తితో బీసీలు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలి

**బీసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు అవసరం**

**ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్**

**హనుమకొండలో బి.పి. మండల్ 108వ జయంతి**




హనుమకొండ, ఆగస్టు 25 (మన దీపం): బి.పి. మండల్ స్ఫూర్తితో వెనుకబడిన వర్గాలు ఐక్యమై స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన బి.పి. మండల్ 108వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పాటైన మండల్ కమిషన్‌కు అధ్యక్షత వహించిన బి.పి. మండల్ ఎంతో శ్రమించి వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అనేక కీలక సిఫారసులు చేశారని నరేందర్ పేర్కొన్నారు. నివేదిక సమర్పించి నాలుగు దశాబ్దాలు దాటినా అందులోని అనేక అంశాల అమలులో పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మండల్ కమిషన్ సిఫారసుల సంపూర్ణ అమలు కోసం బీసీలు ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. 1980లో సమర్పించిన మండల్ కమిషన్ నివేదికలోని ఉద్యోగ రిజర్వేషన్ల సిఫారసులను 1990లో అప్పటి ప్రధాని వి.పి. సింగ్ అమలు చేయనున్నట్లు ప్రకటించడంతో దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిందన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు దక్కాలంటే సంఘటిత రాజకీయ శక్తిగా ఎదగడం అవసరమని చెప్పారు.

**రిజర్వేషన్లకు సుదీర్ఘ చరిత్ర**

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ దేశంలో విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్యానికి ముందే బ్రిటిష్ పాలనలోని కొన్ని ప్రాంతాలు, స్వదేశీ సంస్థానాల్లో రిజర్వేషన్లు అమల్లో ఉండేవని వివరించారు. వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించేందుకు 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15కు క్లాజ్ 4ను చేర్చారని గుర్తుచేశారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ఇది ప్రభుత్వానికి అవకాశం కల్పించిందన్నారు. రాజ్యాంగపరమైన అవకాశాలు ఉన్నప్పటికీ బీసీల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని పేర్కొన్నారు.

**నీతి, నిజాయితీకి మండల్ ఆదర్శం**

ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ బి.పి. మండల్ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచారని అన్నారు. 1918 ఆగస్టు 25న జన్మించిన మండల్ చిన్న వయసులోనే ప్రజాజీవితంలోకి ప్రవేశించి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. రామ్ మనోహర్ లోహియా నాయకత్వంలో పనిచేసిన మండల్ 1968లో బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని చెప్పారు. అధికారం కంటే విలువలకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. 1974లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలోని అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని, అనంతరం 1977లో జనతా పార్టీ తరఫున లోక్‌సభకు ఎన్నికయ్యారని వివరించారు.

**బీసీ జనగణన చేపట్టాలి**

న్యాయవాది రాచకొండ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు తేల్చేందుకు సమగ్ర కుల జనగణన అవసరమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల హయాంలో బీసీలకు తగిన న్యాయం జరగలేదని విమర్శించారు. బీసీ జనగణన, విద్య--ఉద్యోగాల్లో అవకాశాలు, చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ అవసరమన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ఎదురవుతున్న రాజ్యాంగ, న్యాయపరమైన అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

**రాజ్యాధికారంలో వాటాతోనే సామాజిక న్యాయం**

వివిధ బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీ జనగణనతో పాటు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు. బీసీలు కులాలుగా విడిపోయి ఉండకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలు, సంఘాలకు అతీతంగా ఉమ్మడి సమస్యలపై సంఘటితమై రాజకీయ నిర్ణయాధికారంలో సముచిత వాటా సాధించడమే బి.పి. మండల్‌కు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీఐఎఫ్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూరపాటి రమేష్, ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకురాలు న్యాయవాది జన్ను పద్మ, అసంఘటిత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నలిగింటి చంద్రమౌళి, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ నాయకులు తాడిశెట్టి క్రాంతికుమార్, జల్లెల కృష్ణమూర్తి, సద్గుణ, తాడిశెట్టి కార్తీక్, గొల్లపల్లి వీరస్వామి, రాచకొండ ప్రవీణ్‌కుమార్, మడేల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బాలుర ఉన్నత పాఠశాల పెండింగ్ పనులకు రూ.30 లక్షలు

**90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి.. పరీక్షల నిర్వహణపై ఆరా**



కోదాడ, జూలై 28 (మన దీపం): కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న భౌతిక వసతుల పనులను పూర్తి చేసేందుకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పెండింగ్ పనులను పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, వివిధ కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉన్న కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పెండింగ్ పనులను 90 రోజుల్లో పూర్తి చేయాలని ఏఈ ఓబులేష్‌ను ఆదేశించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. ఎఫ్ఏ-1 పరీక్షలు నిర్వహిస్తున్న తీరు, సిలబస్ పూర్తి, విద్యార్థుల చదువు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో కష్టపడి చదివి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో సూర్యనారాయణ, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు డి.మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం: ఉత్తమ్

**38 టీఎంసీల గోదావరి జలాలతో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం**

హైదరాబాద్, ఆగస్టు 25 (మన దీపం): దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదుల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు విస్తృత సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమీక్ష అనంతరం మంగళవారం మీడియాతో మాట్లాడిన మంత్రి, గోదావరి జలాలను ఎత్తిపోసి తెలంగాణలోని విస్తార ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు రూపొందించిన దేవాదుల చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం చేపట్టిన అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు వరుస ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ పూర్తికాకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని నిర్ణయించిందని స్పష్టం చేశారు. దేవాదుల పథకం ద్వారా సుమారు 38 టీఎంసీల గోదావరి జలాలను ఎత్తిపోసి దాదాపు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యమని తెలిపారు. హనుమకొండ, వరంగల్, కరీంనగర్, జనగామ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, సిద్ధిపేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి, ములుగు, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. సమీక్షలో ప్రాజెక్టును విడివిడిగా ప్రతి భాగం వారీగా పరిశీలించి, వివిధ పనులు ఆలస్యమవడానికి కారణమైన అడ్డంకులను గుర్తించినట్లు చెప్పారు. వాటిని పరిష్కరించేందుకు అవసరమైన నిర్దిష్ట చర్యలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ప్రధానంగా భూసేకరణ, పునరావాసం, పునరుద్ధరణ, అటవీ శాఖకు సంబంధించిన సమస్యలపై దృష్టి పెట్టినట్లు మంత్రి వివరించారు. భూసేకరణ ప్రక్రియ, అవార్డు ప్రక్రియ పూర్తయిన చోట అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.6 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారని, అందులో ఇప్పటికే సుమారు రూ.2,500 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు భూసేకరణకు కూడా ఇటీవల నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. మిగిలిన అవసరాల కోసం చట్టపరమైన, పరిపాలనా ప్రక్రియలు పూర్తయ్యే కొద్దీ నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల, రెవెన్యూ శాఖలు, జిల్లా కలెక్టర్లు, ఇంజనీర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. భూసేకరణ, పునరావాసం, ఇతర పరిపాలనా సమస్యల కారణంగా నీటిపారుదల పనులు ఇకపై ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బండి సంజయ్ ధ్వజం

**విద్యాసంస్థలకు కనీస వసతులు కల్పించకుండా విదేశీ విద్యపై మాటలేమిటని ప్రశ్న**

హైదరాబాద్, ఆగస్టు 25 (మన దీపం): రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం ప్రపంచ స్థాయి విదేశీ విద్యాసంస్థలను తెలంగాణకు తీసుకొస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్ తదితర కోర్సులను అందిస్తున్న వేలాది కళాశాలలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. గత ఐదేళ్లలో సుమారు రూ.15 వేల కోట్ల వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేసిన కవిత

**జీవో 97 ప్రభావంపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

హైదరాబాద్, ఆగస్టు 25 (మన దీపం): తెలంగాణలో పాలిటెక్నిక్ విద్య అవసరం, ప్రస్తుత విధానంలోనే దాని కొనసాగింపు, జీవో 97 ప్రభావం తదితర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యావేత్తలు, పార్టీ నాయకులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చే జీవో 97ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొన్నదని ఆమె పేర్కొన్నారు. జీవోను రద్దు చేయాలని, పాలిటెక్నిక్ విద్యను 'శక్తి' అంటే కార్మిక శాఖ పరిధిలోకి తీసుకురావద్దని విద్యార్థులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుతం ఉన్న విధానంలోనే కొనసాగించాల్సిన అవసరం, జీవో 97 వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు, పాలిటెక్నిక్ విద్యను శక్తి శాఖ పరిధిలోకి తీసుకువస్తే ఎదురయ్యే పరిణామాలు తదితర అంశాలను కమిటీ పరిశీలించాలని కవిత ఆదేశించారు. విద్యారంగంలో పనిచేస్తున్న విద్యావేత్తలు, తెలంగాణ రక్షణ సేన నాయకులను కమిటీలో సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. కమిటీ సభ్యులుగా దూగుంట్ల నరేష్ ప్రజాపతి, మొరం వీరభద్రరావు, సురభి, కొంగర ధరణిరాణి, కోట్ల మహేందర్ రెడ్డి (కనిష్క), ఉదరి చంద్ర మోహన్ గౌడ్, నడిపల్లి వెంకటేశ్వరరావులను నియమించారు.

# జీవో 97ను రద్దు చేసి సాంకేతిక విద్యా మండలిని కాపాడాలి

**హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేసిన బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు**

సూర్యాపేట, ఆగస్టు 25 (మన దీపం): రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే జీవో నెం.97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి, లిలిరాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ మండలి (ాదీుజు)లిలిని ప్రస్తుత రూపంలోనే కొనసాగించాలని బీసీ జేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆయన వినతిపత్రం సమర్పించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**సాంకేతిక విద్యా మండలి విలీనంతో విద్యార్థులకు నష్టం**

రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ మండలిని స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులతో పాటు ఈసెట్ ద్వారా బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ పొందాలనుకునే విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉ ందని సైదులు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్య అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న సాంకేతిక విద్యా విధానాలు, పరీక్షల వ్యవస్థ, సర్టిఫికెట్ల జారీ, పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాంకేతిక విద్యా మండలి ప్రస్తుత వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని కోరారు.

# పసుపు రైతుల ఆదాయం పెరగాలంటే విలువ ఆధారిత ఉత్పత్తులు అవసరం: గవర్నర్

**ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయం, మార్కెట్ అనుసంధానంపై దృష్టి**

నిజామాబాద్, ఆగస్టు 25 (మన దీపం): పసుపు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సహజ వ్యవసాయ పద్ధతులు, ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, బలమైన మార్కెట్ అనుసంధానం అవసరమని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర, దేశ శ్రేయస్సుకు పునాది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ 'సునహరి మిట్టి అభియాన్', మార్కెట్ అనుసంధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పసుపు సాగులో విశేష ప్రతిభ కనబరిచిన రైతు సంఘాలను జ్ఞాపికలతో సత్కరించారు. నిజామాబాద్ సారవంతమైన నేల, రైతుల కృషి కారణంగా దేశ పసుపు రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు కావడం ఈ ప్రాంత పసుపు రైతుల చిరకాల ఆకాంక్ష నెరవేరిన ముఖ్య ఘట్టమన్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రత్యేక చొరవ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో పసుపు బోర్డు ఏర్పాటైందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. పసుపు కేవలం వ్యవసాయ ఉత్పత్తి మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆయుర్వేదం, ఆధ్యాత్మికత, దైనందిన జీవితంతో ముడిపడి ఉన్నదని చెప్పారు. భారతదేశ సంపన్న వ్యవసాయ వారసత్వానికి పసుపు ముఖ్య ప్రతీకగా నిలుస్తుందన్నారు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారుగా కొనసాగడమే కాకుండా, పసుపు ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల అంతర్జాతీయ కేంద్రంగా ఎదగాలన్నదే జాతీయ పసుపు బోర్డు లక్ష్యమని వివరించారు. నాణ్యత మెరుగుదల, ఆధునిక సాగు పద్ధతులు, పంట కోత అనంతర నిర్వహణపై రైతులకు శిక్షణ ఇవ్వడంలో జాతీయ పసుపు బోర్డు చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు.

# హైదరాబాద్‌లో 'ఈజీఫార్మసీ' సాంకేతిక వేదిక ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 25 (మన దీపం): వినియోగదారులు, స్థానిక ఔషధ దుకాణాల మధ్య డిజిటల్ అనుసంధానాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రూపొందించిన 'ఈజీఫార్మసీ' సాంకేతిక వేదిక పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త, సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో సీహెచ్. చిరంజీవి మంగళవారం హైటెక్ సిటీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విజేత విద్యాసంస్థల చైర్మన్, ఐశ్వర్య మాక్ సొసైటీ వ్యవస్థాపకుడు, సీఈవో పి. రమేష్ కుమార్ రాజు, శ్రీయా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ అక్కపల్లి తదితరులు హాజరయ్యారు. సీహెచ్. చిరంజీవి నాయకత్వంలో, సహ వ్యవస్థాపకుడు పి. మహేందర్ రెడ్డి భాగస్వామ్యంతో ఈజీఫార్మసీ వేదికను అభివృద్ధి చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వినియోగదారులు, పరిసర ప్రాంతాల్లోని ఫార్మసీల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేసి మరింత సమర్థవంతమైన డిజిటల్ ఫార్మసీ వ్యవస్థను రూపొందించడం ఈ వేదిక ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



## నల్గొండలో విద్యా సామర్థ్యాలపై కలెక్టర్ దృష్టి

**నల్గొండ, ఆగస్టు 25 :**

విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచే బలమైన విద్యా పునాది ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం నల్గొండ మండలంలోని కంచనపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శిం చిన ఆయన విద్యార్థుల విద్యా సామర్థ్యాలను నేరుగా పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి వారి చదవడం, రాయడం, అర్థం చేసుకునే నైపుణ్యాలను పరీక్షించారు. పాఠశాల సందర్శన సందర్భంగా ప్రతి విద్యార్థి స్పష్టంగా చదవగలగడం, సరిగా రాయగలగడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పదాలను గుర్తించడం మాత్రమే కాకుండా వాటి అర్థాలను కూడా తెలుసుకునే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లాలని ఉ పాధ్యాయులకు సూచిం చారు. భాషా పటిమ పెరగడం ద్వారా ఇతర విషయా లను సైతం సులభంగా అర్థం చేసు కునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందని వివరించారు.

**ప్రాథమిక స్థాయిలో కనీస విద్యా సామర్థ్యాలు బలపడకపోతే ఉ న్నత తరగతుల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉ ంటుందని కలెక్టర్ తెలిపారు. అందువల్ల ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన చోట అదనపు శిక్షణ అందించాలని సూచించా రు. విద్యార్థుల అభ్యాసంలో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక దృష్టితో ముందుకు తీసుకురావాలని చెప్పారు. కొత్త పదాలను నేర్పేటప్పుడు వాటి అర్థాలను కూడా వివరించాలని, పదే పదే చదివిం చడం, రాయించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలని ఉ పాధ్యాయు లకు సూచించారు. పాఠ్యపుస్తకాల బోధనతో పాటు భాషా నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించే దిశగా పాఠశాలలు చొరవ చూపాలని పేర్కొన్నారు.**

పాఠశా లల్లో బోధన నాణ్యత మెరుగుపడితేనే విద్యార్థుల భవిష్యత్ బలోపేతం అవుతుందని కలెక్టర్ అభిప్రా యపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకునేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వర్తిస్తూ విద్యార్థుల అభి వృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గదర్శ కత్వం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు ఆదేశిం చారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో భాషా, రచనా, పఠన సామర్థ్యాలను పెంపొం దించడం ద్వారా ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. విద్యా నాణ్య త పెంపు లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల పనితీరును నిరంతరం సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఖమ్మంలో జనసేన డిజిటల్ మీడియా సమ్మేళనం




- సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహణ
- 10 నియోజకవర్గాల పోస్టర్ల ఆవిష్కరణ
- పార్టీ బలోపేతంపై నేతల దిశానిర్దేశం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు

**ఖమ్మం, ఆగస్టు 25 :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ డిజిటల్ మీడియా సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. పార్టీ రాష్ట్ర నాయకులు, అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాస్ అధ్యక్షతన, జనసేన నాయకుడు సాయి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన జనసేన సోషల్ మీడియా పోస్టర్లను రామ్ తాళ్లూరి ఆవిష్కరించారు. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలని నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో సోషల్ మీడియా కార్యకర్తలు, ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా చర్చలు నిర్వహించారు. డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, క్షేత్రస్థాయి అంశాలను వేగంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గడల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎంతో అవసరమన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు పార్టీ విధానాలను సమర్థవంతంగా ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సినీ నటుడు తనీష్ అల్లాడి, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దుంపటి శ్రీనివాస్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి మిరియాల రామకృష్ణతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.






## వన మహోత్సవం విజయవంతం చేయాలి: కలెక్టర్

- ప్రజల భాగస్వామ్యంతో మొక్కల పెంపకం
- చౌడారం గ్రామంలో మొక్కలు నాటిన కలెక్టర్
- ప్రతి మొక్కను సంరక్షించాలని పిలుపు

**జనగామ, ఆగస్టు 25 :**

వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వృక్షాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. “మొక్కలను నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు.గ్రామాలు, పట్టణాల్లో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారుల పక్కన, చెరువుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. నాటిన ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించడం, కంచెలు ఏర్పాటు చేయడం, పశువుల నుంచి రక్షించడం వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పచ్చదనం పెరగడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలందరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భాస్కర్, అటవీ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వన మహోత్సవ లక్ష్యాల సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటిన కలెక్టర్

**ఆదిలాబాద్, ఆగస్టు 25 :**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగం గా నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామ సమీపంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మొక్క లు నాటి పచ్చదనం ప్రాముఖ్యతను చాటా రు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారు లు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలకు నీరు పోసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపుని చ్చారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ సమతుల్యతను కాపాడటం లో వృక్షాల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావర ణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిది ద్దినప్పుడే వన మహోత్సవం లక్ష్యం సార్థకమ వుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొం దించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నా రు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంలో భాగస్వా ములు కావాలని కోరారు. కార్యక్ర మంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. వివిధ శాఖల అధి కారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయ కులు, గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కలు నాటా రు. పచ్చని తెలం గాణ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకా రం అందించా లని కార్యక్రమంలో పిలుపు నిచ్చారు.

## పోలీస్ అధికారుల సంఘం ఎన్నికలు

**నారాయణపేట, ఆగస్టు 25 :**

నారాయణపేట జిల్లా పోలీస్ అధి కారుల సంఘం ఎన్నికల నిర్వహ ణను జిల్లా ఎస్పీ డా. వినీత్ స్వయం గా పరిశీలించారు. ఎన్నికల కేంద్రా న్ని సందర్శించిన ఆయన పోలింగ్ ప్రక్రియ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిం చి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిం చిన ఎస్పీ, ఓటింగ్ ప్రక్రియ సజావు గా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పాల్గొంటున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొ న్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పార దర్శకంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని ఎస్పీ తెలిపారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకు న్నామని చెప్పారు. ఎన్నికల నిబంధ నలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవే క్షణ కొనసాగుతోందని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని సూచించారు. పోలింగ్ కేంద్రా ల్లో భద్రతా ఏర్పాట్లను కూడా ఎస్పీ పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులకు ఆదేశించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. నారాయ ణపే ట జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో కొనసాగుతున్నాయని, ఎన్నికల ప్రక్ర ియ విజయవంతంగా పూర్తయ్యే లా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ డా. వినీత్ వెల్లడించారు.





## వన మహోత్సవంలో మొక్కలు నాటిన అధికారులు

**ఆసిఫాబాద్, ఆగస్టు 25 :**

వన మహోత్సవం--2026 కార్యక్ర మంలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వ ర్యంలో ఆసిఫాబాద్ అటవీ శాఖ కార్యా లయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ‘మన మొక్కలు--మన భవిష్యత్’, ‘మొక్కలు నాటుదాం--ప్రతి వర్షపు చుక్క ను ఒడిసిపట్టుదాం’ అనే నినాదాలతో నిర్వహిం చిన ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి, అదన పు కలెక్టర్‌తో పాటు పలువురు అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అధికా రులు మొక్కలు నాటి పచ్చదనం పెంపుపై అవగాహన కల్పించా రు. పర్యావరణ పరిర క్షణకు మొక్కల పెంపకం అత్యంత అవస రమని పేర్కొం టూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపుని చ్చారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత సాధనలో వృక్షాల పాత్ర ఎంతో కీలకమని అధికారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు విజయ వంతం చేయాలని కోరారు. పట్టణాలు, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రహదా రుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలను నాటడ మే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక చర్య లు తీసుకోవాలని తెలిపారు. వన మహో త్సవం లక్ష్యాలను ప్రజల భాగస్వామ్యంతో పూర్తి చేయడం ద్వారా జిల్లాలో పచ్చదనం మరింత పెరుగుతుందని అధికారులు ఆశా భావం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరా లకు ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బం ది, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సమిష్టి కృషి అవసరమని, ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా వన మహోత్సవం విజయవంతమవుతుందని అధికారులు తెలిపారు.



# రాఖీ ప్రకటనతో కృతి సనన్‌పై ట్రోలింగ్

బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే తాజాగా ఆమె తన సినిమాల కారణంగా కాకుండా ఓ ప్రకటనతో వార్తల్లో నిలిచారు. రక్షాబంధన్ సందర్భంగా ఓ నగల సంస్థ కోసం రూపొందించిన ప్రకటనలో నటించిన కృతి సనన్‌పై కొందరు నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పండుగను ప్రకటనలో చూపించిన తీరుపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దుస్తులపై నెటిజన్ల అభ్యంతరాలు ఈ ప్రకటనలో కృతి సనన్ ఆఫ్-వైట్ రంగు దుస్తుల్లో కనిపించారు. పండుగ సందర్భానికి ఆమె ధరించిన దుస్తులు సరిపోతాయా అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. రక్షాబంధన్ వంటి సంప్రదాయ పండుగను ప్రచారంలో చూపించే సమయంలో మరింత సంప్ర దాయ బద్ధమైన దుస్తులు ధరించి ఉంటే బాగుండేదని కొందరు అభి ప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం దుస్తుల విషయం లో విమర్శలు చేయడం సరికాదని అంటున్నారు. కుక్కకు రాఖీ కట్టడంపైనా చర్చ ప్రకటనలో కృతి సనన్ తన పెంపుడు కుక్కకు రాఖీ కట్టే సన్నివేశం కూడా ఉంది. దీనిపైనా సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. పండుగ సంప్రదాయాలను ఇలా చూపించడం సరికాదంటూ కొందరు విమర్శిస్తుండగా, పెంపుడు జంతువులను కుటుంబ సభ్యులుగా భావించేవారికి ఇందులో తప్పేమీ లేదని మరికొందరు సమర్థిస్తున్నారు. దీంతో ఈ ప్రకటనపై సోషల్ మీడియాలో భిన్నమైన స్పంద నలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఈ ట్రోలింగ్ కొనసా గుతున్న సమయంలోనే కృతి సనన్ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలను పంచుకున్నారు. తన వ్యక్తిగత జీవితానికి సంబం ధించిన ఆ ఫొటోలు కూడా ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రకటనపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కృతి సనన్ స్పందిస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.



# దృశ్యం 4 పై అధికారిక ప్రకటన

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ కథలకు సరికొత్త గుర్తింపు తీసుకొచ్చిన 'దృశ్యం' చిత్ర శ్రేణి నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్న 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిన నేపథ్యంలో నాలుగో భాగంపై ఆసక్తి మరింత పెరిగింది. కేరళలో జరిగిన ఓ ప్రతిష్ఠాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ 'దృశ్యం 4'ను కచ్చితంగా నిర్మించనున్నట్లు వెల్లడించారు. తొలి మూడు భాగాలను ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించిన జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగం నుంచి జార్జ్‌కుట్టి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు పోలీసులను, చట్టాన్ని ఎలా ఎదుర్కొన్నాడన్నదే ప్రధాన కథాంశంగా సాగింది. ప్రతి భాగంలోనూ ఊహించని మలుపులు, ఉత్కంఠభరిత సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు నాలుగో భాగంలో జార్జ్‌కుట్టి ఎలాంటి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు? కథలో ఎలాంటి ట్విస్టులు ఉండబోతున్నాయి? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. త్వరలోనే 'దృశ్యం 4'కు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతర నటీనటులు, చిత్రీకరణ షెడ్యూల్‌ను చిత్రబృందం అధికారికంగా వెల్లడించనున్నట్లు సమాచారం.

# ఇరుముడి వసూళ్ల జోరు




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకు పోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే సానుకూల స్పందన సొంతం చేసుకున్న ఈ చిత్రం వసూళ్లలోనూ జోరు కొనసాగిస్తోంది. ప్రముఖ నిర్మా ణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందు కున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచిందని అభిమానులు సంబరాలు చేసుకుం టున్నారు. చాలా కాలంగా భారీ కమ ర్షియల్ విజయాన్ని ఆశిస్తున్న రవితే జకు ఈ చిత్రం ప్రత్యేక విజయాన్ని అందించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాధారణంగా వారాం తం తర్వాత సోమవారం సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గుతుంటాయి. అయితే 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. నాలు గోరోజు కూడా బుకింగ్స్ బలంగా కొనసా గినట్లు తెలు స్తోంది. రెండు తెలుగు రాష్ట్రా ల్లోని పలు కేంద్రాల్లో ఆక్యుపెన్సీలు భారీగా నమోద వుతున్నాయని సమా చారం. వీకెండ్ తర్వాత కూడా వసూ ళ్ల జోరు కొనసా గుతుండటంతో సినిమా లాంగ్ రన్‌పై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు పెరిగా యి. ఐదో రోజు అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు తెలు స్తోంది. ఎమోషన్, కమ ర్షియ ల్ అంశాలతో పాటు రవితేజ ఎనర్జీ ప్రేక్షకు లను ఆకట్టు కుంటోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో 'ఇరుముడి' మరిన్ని రికార్డులు సాధిస్తుందేమో చూడాలి.



## పెళ్లయిందని చెప్పగానే సినిమా ఛాన్స్ మిస్!

**బిగ్‌బాస్ షో ద్వారా పాపులర్ అయిన స్రవంతి చొక్కారపు ప్రస్తుతం యాంకర్‌గా బిజీగా ఉంటూనే సినిమాల్లోనూ అవకాశాలు అందుకుంటున్నారు. తాజాగా ఆమె నటించిన 'హే బలవంత్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను వెల్ల డించారు. పెళ్లయిందని చెప్పడం వల్ల ఓ భారీ సినిమా అవకాశాన్ని కోల్పోయానని ఆమె చెప్పడం ఇప్పుడు వైరల్‌గా మారింది. హీరోయి న్‌గా ఫిక్స్.. షూటింగ్‌కు అంతా సిద్ధం స్రవంతికి ఓ ప్రముఖ తమిళ నటుడి కుమారుడి తొలి సినిమాలో హీరో యిన్‌గా నటించే అవకాశం వచ్చిందట. ఇందుకోసం స్క్రీన్ టెస్ట్ నిర్వహిం చడంతో పాటు హీరో పక్కన నిలబెట్టి ఫొటోలు కూడా తీశారని తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, తనను హీరోయిన్ గా కూడా ఫిక్స్ చేశారని వెల్లడిం చారు.**



# తను రాయ్ ఇప్పుడు ఎలా ఉన్నారంటే?

ఒకప్పుడు స్టార్ డైరెక్టర్‌గా టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన శ్రీను వైట్ల తెరకెక్కించిన చిత్రాల్లో 'ఆనందం' ప్రత్యేకమైనది. అందమైన ప్రేమకథకు చక్కటి కామెడీని జోడించి తెరకెక్కించిన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆకాష్, రేఖ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. 2001లో విడుదలైన ఈ సినిమా ఘనవిజయం సాధించడంతో పాటు రెండు కేంద్రాల్లో 200 రోజులు ప్రదర్శితమైంది.

**మరో ప్రేమకథతో ఆకట్టుకున్న తను రాయ్**

'ఆనందం'లో ప్రధాన కథతో పాటు వెంకట్, తను రాయ్ మధ్య సాగే మరో ప్రేమకథ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తను రాయ్ తన అమాయకమైన నటనతో మెప్పించారు. ఈ సినిమాలో ఆమె పాత్రకు అప్పట్లో మంచి గుర్తింపు లభించింది. 'ఆనందం' తర్వాత తను రాయ్ తెలుగు, తమిళం, మలయాళం, బెంగాలీ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు.

**ప్రస్తుతం సినిమాలకు దూరంగా..**

సినిమాలతో పాటు ప్రత్యేక పాటల్లోనూ కనిపించిన తను రాయ్.. కాలక్రమేణా సినిమాలకు దూరమయ్యారు. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన 'అప్పర్ రాజు'లో కనిపించిన తర్వాత మళ్లీ వెండితెరపై పెద్దగా కనిపించలేదు. సోషల్ మీడియాలోనూ ఆమె అంతగా యాక్టివ్‌గా ఉండకపోవడంతో ప్రస్తుతం తను రాయ్ ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఆమెకు సంబంధించిన తాజా ఫొటోలు కూడా పెద్దగా అందుబాటులో లేకపోవడంతో నెటిజన్లు ఆరా తీస్తున్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467